ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -334 పేజీలు - 08 వెల - 04/-

బుధవారం 29 అక్టోబర్ 2025

## 8వ పే కమిషన్ కు

# కేంద్రం ఓకే

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల పెంపుపై సిఫార్సులు



**నియామకం జరిగిన 18 నెలల్లోగా కమిషన్ నివేదిక సమర్పణ**


**సుమారు 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం**

**2026 జనవరి 1 నుంచి సిఫార్సులు అమల్లోకి వచ్చే అవకాశం**

**అక్టోబర్28ఆంధ్ర ప్రగతి** కంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇది శుభవార్త. లక్షలాది మంది ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం (8%ష్త్ర జవత్‌తీఖశ్రీ ్గాఖఎ జశీఎఎఱంంఱశీఅ%) ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర కేబినెట్.. 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలకు (%ఁవతీఎం శీట =వటవతీవఅఛవ%) ఆమోదముద్ర వేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల చెల్లింపుల పెంపుపై ఈ కమిషన్ త్వరలో తన పనిని ప్రారంభించనుంది. **మిగతాది** 2లో...

# తీరంలో అలజడి

## కాకినాడ వద్ద తీరం దాటిన మొంథా తుఫాన్



**గంటకు 9నుంచి 110 కిమీ వేగంతో గాలులు**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**-అమరావతి వాతావరణ శాఖ వెల్లడి**

అమరావతి,**అక్టోబర్28 ఆంధ్ర ప్రగతి** ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు సమీపంలో మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని అమరావతి ఐఎండీ ప్రకటించింది. పూర్తిగా తీరాన్ని దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటలు సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొంది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్లు వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. కాకినాడ-మచిలీపట్నం మధ్య మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో తుపాన్ కదిలిందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 120 కిమీ, కాకినాడకి 110 కిమీ, విశాఖపట్నానికి 220 కిమీ దూరంలో కేంద్రీకృతమైందని తెలిపారు. **మిగతాది** 2లో...

## లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే

### కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం

### -మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష



## మాజీ మంత్రి హరీశ్ రావుకు

# పితృవియోగం





- **హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ రావు కన్నుమూత**
- **హరీశ్ రావు కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి**
- **పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖుల సంతాపం**
- **తన బావ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించిన బీఆర్ఎస్ అధినేత**

హైదరాబాద్,**అక్టోబర్28ఆంధ్ర ప్రగతి**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీశ్ రావు ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి సత్యనారాయణ రావు (95) మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలియగానే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా సంతాప సందేశాన్ని విడుదల చేసింది. "మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు టీ హరీశ్ రావు గారి తండ్రి సత్యనారాయణ రావు గారి మరణం పట్ల ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు తీవ్ర సంతాపం తెలిపారు. **మిగతాది** 2లో...

## శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు పవన్ కళ్యాణ్ కి ఆహ్వానం

**ఉప ముఖ్యమంత్రికు ఆహ్వాన పత్రికను అందజేసిన మేనేజింగ్ ట్రస్టీ శ్రీ రత్నాకర్**

**ప్రధాని నరేంద్ర మోదీ తోపాటు వేడుకల్లో పాల్గొంటానన్న శ్రీ పవన్ కళ్యాణ్**

**పుట్టపర్తిలో రోడ్ల నిర్మాణానికి అదనంగా రూ. 30 కోట్లు మంజూరు**

అమరావతి,**అక్టోబర్28 ఆంధ్ర ప్రగతి**

భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని ట్రస్ట్ బోర్డు సభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆహ్వానించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ ఇతర సభ్యులు మంగళవారం క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ కి ఈ మేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు. **మిగతాది** 2లో...



## మావోయిస్టు అగ్రనేత

# బండి సరెండర్

**తెలంగాణ డీజీపీ సమక్షంలో లొంగిపోయిన బండి ప్రకాశ్**

**45 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో క్రియాశీలకం**

**మంచిర్యాల జిల్లా మందమర్రిలో జన్మించిన ప్రకాశ్**




2లో.

## సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

### సినీకార్మిక సంఘం సన్మాన సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,,**అక్టోబర్28 ఆంధ్ర ప్రగతి**

ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం **మిగతాది** 2లో...



## నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు

### పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయం

### వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు



## ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి..

### నామినేట్ చేయనున్న జపాన్!

**టోక్యోలో ప్రధాని సనే టకైచీతో ట్రంప్ భేటీ సందర్భంగా ప్రకటన**

**థాయ్‌లాండ్-కంబోడియా, గాజా శాంతి ఒప్పందాల ఘనత ట్రంప్‌దేనన్న జపాన్ ప్రధాని**

**ఇప్పటికే ట్రంప్‌ను నామినేట్ చేసిన ఇజ్రాయెల్, పాకిస్థాన్, కంబోడియా వంటి దేశాలు**

**కీలక ఖనిజాలపై అమెరికా, జపాన్ మధ్య ఒప్పందం**

ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నామినేట్ చేసే దేశాల జాబితాలో జపాన్ కూడా చేరనుంది. ప్రస్తుతం ఆసియా పర్యటనలో ఉన్న ట్రంప్‌కు మద్దతు తెలుపుతున్నట్లు జపాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు వైట్‌హౌస్ ఒక ప్రకటన విడుదల చేసింది**మిగతాది** 2లో...



# మాజీ మంత్రి హరీశ్ రావుకు పితృవియోగం

(మొదటి పేజీ తరువాయి)

వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. హరీశ్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.సత్యనారాయణ రావు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి. ఆయన మరణవార్త తెలియగానే బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావుతో పాటు పలువురు పార్టీ నేతలు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటిస్తున్నారు. హరీశ్ రావు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు పలువురు నేతలు సిద్ధమవుతున్నారు.సత్యనారాయణ రావు అంత్యక్రియలు సాయంత్రం హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయన భౌతికకాయానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు.



కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న సత్యనారాయణ రావు పార్థివ దేహానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. అనంతరం హరీశ్ రావును, ఆయన తల్లి, తన ఏడో సోదరి అయిన లక్ష్మిని కేసీఆర్ పరామర్శించారు.సత్యనారాయణ రావు, కేసీఆర్‌కు స్వయానా బావ అవుతారు. ఈ సందర్భంగా తన బావతో ఉన్న అనుబంధాన్ని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సత్యనారాయణ రావు మృతి



వార్త తెలిసిన వెంటనే కేసీఆర్ ఫోన్‌లో హరీశ్ రావుతో మాట్లాడి ధైర్యం చెప్పిన విషయం తెలిసిందే.అదే విధంగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సత్యనారాయణ రావు భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా సత్యనారాయణ రావుకు నివాళులర్పించి, హరీశ్ రావు కుటుంబాన్ని పరామర్శించారు.

# 8వ పే కమిషన్ కు కేంద్రం ఓకే

హైదరాబాద్,,**అక్టోబర్28ఆంధ్ర ప్రగతి**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇది శుభవార్త. లక్షలాది మంది ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం (8%ష్ట్ర జవత్‌త్ఖుశ్రీ ్రూఖఎ జశీఎఎఱంంఱశీఅ%) ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర కేబినెట్.. 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలకు (%ఎవతీఎం శీట =వటవతీవఅషెవ%) ఆమోదముద్ర వేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల చెల్లింపుల పెంపుపై ఈ కమిషన్ త్వరలో తన పనిని ప్రారంభించనుంది.ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మందికి పైగా పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. వేతన సంఘం ఒక తాత్కాలిక వ్యవస్థలా పనిచేస్తుంది. ఇందులో ఒక ఛైర్‌పర్సన్, ఒక పార్ట్‌టైమ్ సభ్యుడు, ఒక మెంబర్-సెక్రటరీ ఉంటారు. ఈ కమిషన్ తన నియామకం జరిగిన తేదీ నుంచి 18 నెలల్లోగా ప్రభుత్వానికి తన సిఫార్సులను సమర్పించాల్సి ఉంటుంది. అవసరమైతే, తుది సిఫార్సులకు ముందే మధ్యంతర నివేదికలు కూడా ఇచ్చే వెసులుబాటును కల్పించారు.సిఫార్సులు చేసేటప్పుడు కమిషన్ పలు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ నిర్దేశించింది. దేశ ఆర్థిక పరిస్థితి, ఆర్థిక క్రమశిక్షణ ఆవశ్యకత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల లభ్యత వంటి అంశాలను పరిశీలించనుంది. అలాగే, ఈ సిఫార్సుల ప్రభావం రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందో కూడా అంచనా వేయనుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (%ూూఖ%), ప్రైవేట్ రంగంలోని ఉద్యోగుల జీతభత్యాలు, పని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని నివేదిక రూపొందించాల్సి ఉంటుంది.సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. ఉద్యోగుల జీతభత్యాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇతర సేవా నిబంధనలను సమీక్షించి, వాటిలో మార్పులను సూచించడం ఈ కమిషన్ ప్రధాన విధి. ఈ క్రమంలో, 8వ వేతన సంఘం సిఫార్సులు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. 7వ వేతన సంఘాన్ని 2014 ఫిబ్రవరిలో ఏర్పాటు చేయగా, దాని సిఫార్సులను ప్రభుత్వం 2016 జనవరి నుంచి అమలు చేసిన విషయం తెలిసిందే. 8వ వేతన సంఘం ఏర్పాటుపై ప్రభుత్వం 2025 జనవరిలో ప్రకటన చేసింది. తాజాగా కేబినెట్ ఆమోదంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందుకు సాగనుంది.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

**(మొదటి పేజీ తరువాయి)**కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే

## కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం -మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష

అమరావతి్,,**అక్టోబర్28ఆంధ్ర ప్రగతి** మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.




మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం – కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
పేర్కొన్నారు.

# మావోయిస్టు అగ్రనేత బండి సరెండర్

## తెలంగాణ డీజీపీ సమక్షంలో లొంగిపోయిన బండి ప్రకాశ్

ొ,**అక్టోబర్28ఆంధ్ర ప్రగతి**
మావోయిస్టు పార్టీకి తెలంగాణలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్దాలుగా పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ నేత బండి ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిశారు.దాదాపు 45 సంవత్సరాలుగా సీపీఐ (మావోయిస్టు) పార్టీలో బండి ప్రకాశ్ క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, నేషనల్ పార్క్ ఏరియాకు కీలక ఆర్గనైజర్‌గా ఆయన పలు ముఖ్య బాధ్యతలు నిర్వర్తించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి ఆయన స్వస్థలం. 1982–84 మధ్యకాలంలో జరిగిన 'గో టు ద విలేజెస్' ఉద్యమంలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) తరఫున ఆయన పనిచేశారు. ఆ తర్వాత మావోయిస్టు పార్టీ అనుబంధ సంస్థ అయిన సింగరేణి కార్మిక సంఘానికి అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు.ఇటీవల కాలంలో పలువురు కీలక మావోయిస్టు నేతలు లొంగిపోతున్న నేపథ్యంలో, దాదాపు నాలుగున్నర దశాబ్దాల అనుభవం ఉన్న బండి ప్రకాశ్ వంటి సీనియర్ నేత లొంగిపోవడం పార్టీకి కోలుకోలేని దెబ్బ అని పోలీసు వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి..

(మొదటి పేజీ తరువాయి).
సోమవారం జపాన్ పర్యటనకు వచ్చిన డొనాల్డ్ ట్రంప్, ఆ దేశ నూతన ప్రధాని సనే టకైచీతో సమావేశమయ్యారు. టోక్యోలోని అకసకా ప్యాలెస్‌లో జరిగిన ఈ భేటీ సందర్భంగా, నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ నామినేషన్‌కు తాము మద్దతిస్తామని టకైచీ స్పష్టం చేసినట్లు వైట్‌హౌస్ పేర్కొంది. అయితే, దీనిపై జపాన్ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

ఈ సమావేశంలో అంతర్జాతీయ శాంతి స్థాపన కోసం ట్రంప్ చేస్తున్న కృషిని టకైచీ కొనియాడారు. ముఖ్యంగా థాయ్‌లాండ్-కంబోడియా మధ్య శాంతి ఒప్పందం, గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారని ఆమె ప్రశంసించారు. "అధ్యక్షా, మీరు థాయ్‌లాండ్, కంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని సాధించడంలో విజయం సాధించారు. అలాగే, మధ్యప్రాచ్యంలో మీరు ఇటీవల కుదిర్చిన ఒప్పందం అపూర్వమైనది, చారిత్రాత్మకమైనది" అని టకైచీ అన్నారు. ఆసియాలో అమెరికాకు జపాన్ అత్యంత విశ్వసనీయ మిత్రదేశంగా ఉంది. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ మూలకాలపై ఒక ముఖ్యమైన ఒప్పందం కూడా జరిగింది.అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ట్రంప్ తనను తాను 'శాంతి అధ్యక్షుడు'గా అభివర్ణించుకుంటున్నారు. గాజా యుద్ధం, భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతలు, థాయ్‌లాండ్-కంబోడియా వివాదం సహా మొత్తం ఎనిమిది యుద్ధాలకు ముగింపు పలికినట్లు ఆయన పలు సందర్భాల్లో పేర్కొన్నారు. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి ఆయనకు దక్కనప్పటికీ, ఇజ్రాయెల్, పాకిస్థాన్, కంబోడియా, థాయ్‌లాండ్ వంటి అనేక దేశాలు ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వానికి బహిరంగంగా మద్దతు తెలిపి, అధికారికంగా నామినేట్ చేశాయి.ఆసియా పర్యటనలో భాగంగా ట్రంప్ మొదట మలేషియాలో పర్యటించి ఆసియాన్ సదస్సులో పాల్గొన్నారు. అనంతరం జపాన్‌కు చేరుకున్నారు. బుధవారం ఇక్కడి నుంచి దక్షిణ కొరియాకు బయలుదేరనున్నారు. అక్కడ ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (ఎపెక్) సదస్సులో పాల్గొంటారు. వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో కూడా ట్రంప్ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు.

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

## 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు

## చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్,**అక్టోబర్28ఆంధ్ర ప్రగతి** తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు పవన్ కళ్యాణ్ కి ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి).
శత జయంతి ఉత్సవాల వివరాలు తెలియజేశారు. నవంబర్ 19వ తేదీన గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీతో శత జయంతి ఉత్సవాలకు హాజరుకానున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి గారితో కలసి వేడుకలకు హాజరవుతానని సత్యసాయి ట్రస్ట్ బోర్డు సభ్యులకు శ్రీ పవన్ కళ్యాణ్ తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించినట్టు చెప్పారు. శ్రీ సత్యసాయి మందిరానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.30 కోట్లు అదనంగా కేటాయించినట్టు చెప్పారు. శత జయంతి ఉత్సవాలలోపు మందిరానికి అనుసంధాన రహదారులను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. రోడ్ల నిర్మాణానికి రూ. 30 కోట్ల ప్రత్యేక నిధిని కేటాయించినందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి సత్యసాయి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ శ్రీ రత్నాకర్ ధన్యవాదాలు తెలిపారు.

# కాకినాడ వద్ద తీరం దాటిన మొంథా తుఫాన్

(మొదటి పేజీ తరువాయి).
పూర్తిగా తీరం దాటడానికి 3-4 గంటల సమయం పడుతోందన్నారు. దీని ప్రభావంతో కోస్తా వెంబడి గంటకు 90-100 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వివరించారు. ప్రజలు సురక్షితంగా ఇంట్లోనే ఉండాలన్నారు. కృష్ణా జిల్లాలోని గుడివాడలో తుఫాను ప్రభావంతో భారీ గాలులతో పలుచోట్ల ప్రధాన రహదారుల్లో చెట్లు నేలకూలాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, గుడివాడ ముదినేపల్లి ప్రధాన రహదారిలో వృక్షాలు నేల కూలాయి. గుడివాడ - విజయవాడ ప్రధాన రహదారిలో వృక్షాలు నేలకొరిగాయి. దీంతో రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. హుటాహుటిన విపత్తు స్పందన / అగ్నిమాపక శాఖ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. చిమ్మ చీకటిలో ఆధునిక యంత్ర సామాగ్రితో రోడ్లపై కూలిన చెట్లను బృందాలు తొలగిస్తున్నాయి. ముదినేపల్లి ప్రధాన రహదారిలో కూలిన వృక్షాలను గుడివాడ రూరల్ పోలీసులు తొలగించారు. ప్రకాశం జిల్లాలో తుపాను ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడుతున్నాయి. ఈదురు గాలులతో ఒంగోలుతో పాటు తీర ప్రాంత గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నాగులుప్పలపాడు మండలం చదలవాడ వద్ద రామన్న చెరువుకి గండి పడింది. ఒంగోలు - చీరాల రహదారిపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు క్లియర్ చేస్తున్నారు. వర్షాల ధాటికి సంతనూతలపాడు చెరువు నిండి అలుగు పారుతుంది. ఒంగోలు - చీమకుర్తి రహదారిపై వరద నీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు చర్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చెట్లు పడి, విద్యుత్ తీగలు తెగి, స్తంభాలు కూలిన ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పరిస్థితిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. నిపిపివేసిన ప్రాంతాల్లో త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరించేలా మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సమస్య తలెత్తిన ప్రాంతాల్లో సిబ్బంది వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 29 అక్టోబర్ 2025

# ఐఎంఏ నంద్యాల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులుగా డాక్టర్ కె. శ్రీనివాసరావు.
- కార్యదర్శిగా డాక్టర్ మహమ్మద్ రఫీ.
- 45 మందితో కార్యవర్గం ఏర్పాటు
- రెండు సంవత్సరాల పదవీకాలం
- నవంబర్ 11న ప్రమాణ స్వీకారం



ఐఎంఏ నంద్యాల నూతన అధ్యక్షులు డాక్టర్ కె. శ్రీనివాసరావు.



ఐఎంఏ నంద్యాల నూతన కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:**
భారత జాతీయ వైద్య సంఘం అనుబంధంగా నంద్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
500 మంది వైద్యులు సభ్యులు గా ఉన్న నంద్యాల ఐఎమ్ఎ కు రెండు సంవత్సరాల పదవీకాలం కోసం 45 మందితో కూడిన పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ఎన్నికల అధికారిగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనీల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు 2025-26 వ సంవత్సరానికి అధ్యక్షులుగా కర్నూలు వైద్య విధాన పరిషత్ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కె. శ్రీనివాసరావు, 26 - 27 వ సంవత్సరానికి డాక్టర్ పనిల్ కుమార్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. మిగిలిన కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. కార్యదర్శిగా డాక్టర్ మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ నాగమణి, డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్ ,డాక్టర్ హరిత కోశాధికారిగా, డాక్టర్ షబ్నం, డాక్టర్ ఫ్రాంక్ మోహన్ సంయుక్త కార్యదర్శులుగా, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఫణీంద్ర రెడ్డి నిర్వాహక కార్యదర్శులుగా, సహ కోశాధికారిగా డాక్టర్ లలిత లను ఎన్నుకున్నారు.అదేవిధంగా వివిధ విభాగాలకు సమన్వయకర్తలుగా మహిళా విభాగానికి డాక్టర్ కల్పన, మిషన్ పింక్ హెల్త్ విభాగానికి డాక్టర్ అరిఫా బాను, అకాడమిక్ విభాగానికి డాక్టర్ సుసుమ, వైద్య సంక్షేమ విభాగానికి డాక్టర్ రవికాంత్ రెడ్డి, ప్రొఫెషనల్ ఇన్సూరెన్స్ విభాగానికి డాక్టర్ గెలివి సిద్ధార్థ లు బాధ్యతలు నిర్వహిస్తారు. కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ విజయబాబు, డాక్టర్ రాధికా జ్యోతి, డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి ,డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ క్రాంతి చైతన్య, డాక్టర్ దిలీప్ కుమార్ రెడ్డి ,డాక్టర్ బండి భరత్ కుమార్ రెడ్డి ,డాక్టర్ వి.వి.ఎం. మురళి ,డాక్టర్ మహమూద్,డాక్టర్ మణిదీప్, డాక్టర్ సంపత్ రెడ్డి ,డాక్టర్ అనిత, డాక్టర్ రవితేజ, డాక్టర్ విష్ణుప్రియ లను ఎన్నుకున్నారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ లో నాయకులుగా ఉన్న మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ,మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ వసుధ,రాష్ట్ర ప్రొఫెషనల్ ఇన్సూరెన్స్ స్కీమ్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్,నంద్యాల ఐఎంఏ తక్షణ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ నంద్యాల కు గతంలో అధ్యక్షులుగా పని చేసిన డాక్టర్ సహదేవుడు,డాక్టర్ ఆదినారాయణ,డాక్టర్ వేణుగోపాల్ గుప్తా,డాక్టర్ వినోద్ కుమార్,డాక్టర్ జఫరుల్లా ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యవర్గ సమావేశాల్లో పాల్గొంటారు. ఐ ఎమ్ ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ ఐఎంఏ ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో, పట్టణ వాడ లలో వైద్య శిబిరాలను నిర్వహించాలని, వైద్యుల పరిజ్ఞానాన్ని నిత్య నూతనంగా అభివృద్ధి చేసుకోవడానికి నిరంతర వైద్య విద్య సదస్సులు నిర్వహించాలని కోరారు. నూతన అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 50 సంవత్సరాల చరిత్ర గల నంద్యాల ఐఎంఏ కీర్తి ప్రతిష్టలు నిలబెట్టే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.కార్యదర్శిగా ఎన్నుకోబడ్డ డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 11వ తేదీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహిస్తామని తెలిపారు.

# అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు.. ప్రయాణాలు చేయరాదు..

**'మొంథా' తుఫాన్ ప్రభావం వలన నంద్యాల జిల్లా ప్రజలకు ఎస్పీ అత్యవసర విజ్ఞప్తి**

**భారీ వాహనాలను రాత్రి 7 గంటల నుండి సురక్షితమైన ప్రాంతాలలో నిలుపుకోవాలి**

**వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది**

**జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్**




**జిల్లా ప్రజలకు, పోలీసు అదికారులకు ఎస్పీ ముఖ్యమైన సూచనలు**

**నంద్యాల క్రైం, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 28:**
వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఇప్పటికే నంద్యాల జిల్లాకు"మొంథా" తుఫాన్ ప్రభావం వలన ఆరెంజ్ అలర్ట్ ఇచ్చిన నేపథ్యంలో జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలను ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ అత్యవసరంగా ఈ మార్గదర్శకాలను జారీ చేశారు.
జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలను రాత్రి 7 గంటల నుంచి సురక్షితమైన ప్రాంతాలలో నిలుపుకోవాలి. రాత్రి ప్రయాణాలు చేయరాదు. విపరీతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప వర్షంలో బయటకు వెళ్లొద్దని అనవసర ప్రయాణాలు చేయవద్దు. భారీ వర్షం లేదా ఈదురుగాలుల సమయంలో ప్రజలు స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దు. ముఖ్యంగా మట్టి మిద్దెలలో ఉన్న వారు శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. వర్షం పడే సమయంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. నిరంతరం ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా కాలువలు, వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉంటే లేదా వరదలు వచ్చే అవకాశం ఉంటే, వెంటనే సంబంధిత స్థానిక పరిపాలనాధికారులకు అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు సమాచారం తెలియజేయాలని కోరారు. తుఫాన్ ప్రభావం విద్యుత్ అంతరాయం, ఇళ్లల్లోకి నీరు చేరడం, చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు వైర్లు తెగిపోవడం, ఎవరైనా ప్రమాదంలో ఉన్న పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చు. నంద్యాల జిల్లా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండి పై సూచనలు పాటించి సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వం మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయబడును

**పత్తి రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించి తమ పత్తిని మద్దతు ధరకు విక్రయించుకోవచ్చు**

**జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:**
రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు పండించిన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు.
రైతులకు మద్దతు ధర రూ. 8110/-ధర కోసం పత్తిలో తేమశాతం 8 శాతానికి మించకూడదు. ప్రతి 1 శాతానికి 81.10 రూపాయల ధర తగ్గుతుంది.
పత్తిలో తేమశాతం 12 శాతం కంటే మించి ఉన్న పత్తిని సిసిఐ వారు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరు.
రైతులు పత్తి పంటను ఇంటి వద్దనే ఆరబెట్టుకొని ఎండిన తర్వాత నాణ్యత గల పత్తిని మార్కెట్ యార్డుకు గాని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు గాని తీసుకురావాలి.
రైతులు సీసీఐ కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పకుండా తమ ఆధార్ కార్డు పట్టాదారు పాసు బుక్కు మరియు ఆధార్ కు అనుసంధానం కలిగిన మొబైల్ ఫోన్ ఓటిపి కొరకు తీసుకురావాలి.
రైతులు కాపాస్ కిసాన్ యాప్ ద్వారా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లోని గూగుల్ ప్లే స్టోర్ మరియు ఆపిల్ స్టోర్ లో ఉన్న కిసాన్ మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ స్లాట్ ని బుక్ చేసుకోవచ్చు.

**బుక్ చేసుకునే విధానం:**
1.కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేయండి.
2.మొబైల్ నెంబర్ మరియు ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వండి.
3.లాగిన్ అయిన తర్వాత 2 వ ఆప్షన్ ఎంచుకొని స్లాట్ బుక్ చేసుకోండి. 4.స్లాట్ బుక్ ఆప్షన్ ఎంచుకున్న తర్వాత మార్కెట్ పేరు, జిన్నింగ్ మిల్లు పేరు, స్లాట్ తేదీ, సమయం మరియు ముఖ్యంగా రైతు అమ్ముకోవాల్సిన సరాసరి పత్తి క్వింటాళ్లు నమోదు చేసి నిర్ధారణ చేయండి.
5.రైతు నిర్ధారణ చేసిన తర్వాత స్లాట్ బుకింగ్ కన్ఫామ్డ్ అయినట్లుగా మెసేజ్ వస్తుంది. 6.రైతు స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత అనివార్య కారణాల చేత సిసిఐ కొనుగోలు కేంద్రమునకు రాలేని పక్షంలో 24 గంటల ముందే స్లాట్ క్యాన్సిల్ చేసుకోవచ్చును.
జిల్లాలోని పత్తి రైతులందరూ పైన పేర్కొన్న సూచనలను అనుసరించి తమ పత్తిని మద్దతు ధరకు అమ్ముకోవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పై ప్రకటనలో పేర్కొన్నారు.

# నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం 31న.

**మున్సిపల్ కమిషనర్ బి శేషన్న.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:**
నంద్యాల పట్టణ అభివృద్ధి దిశగా మున్సిపాలిటీ కీలక అడుగులు వేయబోతోంది. ఈ నెల 31వ తేదీ (శుక్రవారం) ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించబడనుందని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు.చైర్పర్సన్ మా బున్నీసా అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో మొత్తం 31 అజెండా అంశాలు చర్చకు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాలలో తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, స్ట్రీట్ లైట్లు, శానిటేషన్, పన్నుల వసూళ్లు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి ప్రజా అవసరాలకు సంబంధించిన కీలక అంశాలు ఉన్నాయని కమిషనర్ వివరించారు. పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు స్పష్టమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్నారు.సమావేశానికి కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు హాజరై పట్టణ అభివృద్ధికి సహకరించాలి అని కమిషనర్ బండి శేషన్న పిలుపునిచ్చారు.సమావేశం సందర్భంగా పలు ప్రజా ప్రయోజన అంశాలపై చర్చ, తీర్మానాలు ఆమోదం పొందే అవకాశం ఉందని మున్సిపల్ వర్గాలు వెల్లడించాయి.

# అవినీతి రహిత ఆంధ్ర ప్రదేశ్ గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28:**
అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా టోల్‌ఫ్రీ నంబర్ 1064 గోడపత్రికను మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రజలు ఎక్కడైనా అవినీతి ఘటనలు గమనించినప్పుడు వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1064 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, సమర్థత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అవినీతి రహిత సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. "అవినీతి రహిత ఆంధ్ర ప్రదేశ్ %-% మన అందరి బాధ్యత" అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు కృష్ణయ్య, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28:**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో "మొంథా" తుఫాను కారణంగా నంద్యాల జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలెవరు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా సరాసరి సగటు వర్షపాతం మూడు సెంటీమీటర్లు నమోదయిందని కలెక్టర్ తెలిపారు. అత్యధికంగా రుద్రవరం మండలంలో 5 సెంటీమీటర్లు, నంద్యాల అర్బన్‌లో నాలుగు సెంటీమీటర్లు, సిరివెళ్ల, గోస్పాడు, శ్రీశైలం, నంద్యాల రూరల్, ఆళ్లగడ్డ, మహానంది, కోవెలకుంట్ల, చాగలమర్రి, ఆత్మకూరు మండలాల్లో మూడు సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదయిందన్నారు. తుఫాను ప్రభావం కారణంగా వర్షాలు మరో 3 రోజులు కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలి అని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దు.విద్యుత్ స్తంభాలు, తెగిన విద్యుత్ తీగలు, వాగులు, వంకలు, చెరువులు, కెనాల్లు వంటి ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లరాదన్నారు. మట్టిమిద్దెలలో నివాసం ఉండకుండా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించి పశుసంపదను కాపాడుకోవాలన్నారు. తుఫాను, వర్షం సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08514 - 293903 కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం సదరం క్యాంపులు వాయిదా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28:**
మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా ఈ నెల 29, 30, 31 తేదీలలో జరగాల్సిన పునఃపరిశీలన క్యాంపులు వాయిదా వేయబడినట్లు డీఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ, ఆత్మకూరు, గడివేముల, గోస్పాడు, జూపాడుబంగ్లా, ఆత్మకూరు అర్బన్, బనగానపల్లి, బేతంచర్ల, చాగలమర్రి, డోన్, డోన్ అర్బన్, బండి ఆత్మకూరు మండలాల్లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందజేయబడుతున్న సామాజిక భద్రతా మరియు వికలాంగుల పెన్షన్లకు సంబంధించిన సదరం అప్పీల్ పునఃపరిశీలన కొత్త తేదీలను త్వరలో మండల సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ లబ్ధిదారులకు నోటీసుల రూపంలో తెలియజేస్తామని ఆయన తెలిపారు. అందువల్ల, పై తేదీలలో పెన్షన్ లబ్ధిదారులు ఎవరూ హాస్పిటల్ లేదా క్యాంపు ప్రాంగణాలకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తగిన చర్యలు తీసుకుని, సచివాలయ సిబ్బంది ద్వారా డిసేబుల్ పెన్షనర్లకు సమాచారం చేరేలా చూడాలని శ్రీధర్ రెడ్డి సూచించారు.

# గిరిజన భవన్ నిర్వాహణపై దృష్టి పెట్టండి.

**-టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప డిమాండ్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు అక్టోబర్ 28:** కర్నూలు జిల్లా కేంద్రంలో బి తాండ్రపాడు దగ్గర ఉన్న గిరిజన భవన్ పై దృష్టి పెట్టాలని జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్ ని కలిసి మంగళవారం సంక్షేమ భవన్ నందు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్( టి ఎస్ ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు రాగిరిచంద్రప్ప మాట్లాడుతూ గిరిజన ప్రజల అవసరాల కోసం, గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కొన్ని ఏళ్ళ క్రితం గిరిజన భవన్ ఏర్పాటు చేయడం జరిగింది. గిరిజన భవన్ కు సంబంధించి నేటికి కూడా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజన భవన్ కు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి గిరిజన గిరిజన భవన్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి గిరిజన భవన్ కు అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, టి ఎస్ ఎఫ్ నాయకులు లోకు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు.

### ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 28:**మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మహానంది మండలం ఎం సి ఫారం గ్రామ సమీపంలోని పాలేరు వాగును పరిశీలించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు ఎవరూ రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కు కాల్ చేయాలని కోరారు.

## పోలియో వ్యాక్సిన్ కనుగోన్న శాస్త్రవేత్త శ్రీ జోనస్ ఎడ్వర్డ్ సాల్క్ సేవలు చిరస్మరణీయం.

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 28:**
డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో శాస్త్రవేత్త శ్రీ జోనస్ ఎడ్వర్డ్ సాల్క్ గారి జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూమన భారతదేశం లోని యువత మేధస్సు ను, యువ శాస్త్రవేత్తలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెన్నుతట్టి ప్రోత్సహించాలి.మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారులిశ్రీ జోనస్ ఎడ్వర్డ్ సాల్క్ 1914 అక్టోబరు 28 జన్మించారు. ఈయన అమెరికన్ వైద్య పరిశోధకుడు మరియు వైరస్ అధ్యయనవేత్త. ఇతను మొట్టమొదటి సమర్ధవంతమైన క్రియాశూన్య పోలియో వైరస్ టీకాను కనుగొని అభివృద్ధిపరచాడు. న్యూయార్క్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ లో చదువుతున్నప్పుడు సాల్క్ తన మొదటి నుండి పరిశోధనల వైపు మొగ్గు చూపేవారు.ఆయన వైద్య పరిశోధన వైపు వెళ్లాలనుకున్నాడు.చివరి వరకు పరిశోధనలు చేస్తూనే ఉన్నారు .జోనస్ ఎడ్వర్డ్ సాల్క్1995 జూన్ 23 మరణించారు. భయంకరమైన పోలియో మహమ్మారికి వ్యాక్సిన్ కనుక్కొని ప్రపంచ వ్యాప్తంగా పోలియోని తరిమికొట్టిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి మంచి ప్రయోగాలు చేసి దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా జాగ్రత్తలు పాటించండి.

### 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:**
తీవ్ర ప్రభావం దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు, నంద్యాల నియోజకవర్గ శాసన శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆదేశాలనుసారం నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు,రానున్న రెండు రోజులు తుఫాన్ సమయంలో గంటకు 80 నుండి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించి, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది. వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులను సురక్షితంగా వారి ఇళ్లకు తరలించేందుకు విద్యా శాఖ, రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టినట్లు టీడీపీ సీనియర్ నేత తాటికొండ బుగ్గ



రాముడు తెలిపారు,ఆయన మాట్లాడుతూ, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, అవసరమైతే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులు లేదా సురక్షిత శిబిరాల్లో తాత్కాలికంగా నివసించాలని సూచించారు. శంఖవరం గ్రామం లో నీటి మునిగిన ప్రాంతాల్లో పాడుబడిన ఇండ్లు పడిపోవడానికి అవకాశం ఉందని హెచ్చరిస్తూ, అలాంటి కుటుంబాలను తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ తీగల దగ్గరకి
వెళ్లకూడదని తాటికొండ బుగ్గ రాముడు సూచించారు. రైతులు తమ పంటలు, ఎరువులు, విత్తనాలను తుఫాన్ కారణంగా నష్టపోకుండా సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలని, అవసరమైతే పంట పొలాల్లో నీరు నిల్వ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అన్ని విభాగాలను అప్రమత్తం చేసిందని, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎవరికి ఏ సమస్య వచ్చినా మంత్రి ఎన్ఎండి ఫరూక్ సహకారంతో కూటమినాయకులు అందు బాటులో ఉంటారని తెలిపారు.

## దివ్యాంగుడు సుధాకర్ కు ప్రభుత్వం న్యాయం చేయాలి.

**ఆంధ్ర ప్రగతి రుద్రవరం అక్టోబర్ 28:**
నంద్యాల జిల్లా లోని రుద్రవరము మండలం గ్రామానికి చెందిన ఎస్సీ కులానికి చెందిన వికలాంగుడు ఎన్ సుధాకర్ గారికి చిన్న కంబలూరు గ్రామంలో సర్వే నంబర్ 270 / 2, విస్తీర్ణము 3 ఎకరాలు గల భూమిని ప్రభుత్వం వారు 2006లో డి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారు. ఆ భూమి సాగు చేసుకునే జీవనం సాగించే క్రమంలో కొందరు అదే గ్రామానికి చెందిన భూకబ్జాదారులు ఆ భూమిని నకిలీ పట్టాలతో ఆక్రమించి కోర్టుకు కేసు వేయగా ఆంధ్రప్రదేశ్ గౌరవ న్యాయస్థానం కోర్టు వారు సుధాకర్ వికలాంగునికి అనుకూలంగా తీర్పు ఇచ్చారు. అయితే నకిలిపటాలతో భూమిని ఆక్రమించిన వారిపై ఇంతవరకు నంద్యాల జిల్లా ఎస్పీ ని ,నంద్యాల జిల్లా కలెక్టర్ ని పలుసార్లు అర్జీ రూపంలో విన్నవించుకున్న న్యాయం జరగకపోగా.. వికలాంగుల ఆదరణ సేవా సమిత్ రాష్ట్ర అధ్యక్షులు మరియు దాసు అధ్యక్షతన పలువురు వికలాంగులతో రుద్రవరం తాసిల్దార్ ని కలిసి పొలానికి సంబంధించిన విషయం అంతా సవివరంగా తెలియజేయడం జరిగింది. అయితే రెవెన్యూ అధికారులు కలెక్టర్ కి తప్పుడు



ఎండార్స్మెంట్ ఇవ్వడం జరిగింది.. ఆ ఎండార్స్మెంట్ కూడా తప్పు అని సంబంధిత తాసిల్దార్ కి వివరించడం జరిగింది. అన్ని రెవెన్యూ రికార్డులు పరిశీలించి భూకబ్జాదారులపై నకిలీ పట్టాలతో సుధాకర్ భూముల ఆక్రమించిన వారిపై వికలాంగుల చట్టం 2016 మరియు సివిల్ క్రిమినల్ కేసు నమోదు చేయాలని అలా చేయని పక్షంలో రుద్రవరం తాసిల్దార్ ఎదుట అన్ని వికలాంగుల సంఘాల మరియు ప్రజా సంఘాల నాయకుల మద్దతు తో భారీగా తాసిల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని త్వరలో కలవనున్నట్లు మరియదాసు తెలియజేశారు. కావున వికలాంగులకు న్యాయం చేసేంతవరకు అన్ని వికలాంగుల సంఘాల మద్దతు ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదరణ సేవా సమితి వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు జజారి మరి దాస్ మన నంద్యాల జిల్లా మహిళా వికలాంగుల అధ్యక్షురాలు కె శివమ్మ మరియు ఎన్ సుధాకర్ రుద్రవరం మండల అధ్యక్షులు అబ్దుల్లా సత్తార్ ఎల్లప్ప సులోచన పాల్గొని35 కేజీల రేషన్ కార్డులు మరి ఇంటి పట్టాలు అను సమస్యల పైన తాసిల్దార్ ని అడగడం జరిగింది. సానుకూలంగా స్పందించి వీటిని అన్నిటిని ప్రభుత్వానికి పంపించి నీకు న్యాయం జరిగేలా చూస్తానని ఆమె ఇవ్వడం జరిగింది.

## ముగిసిన వి ఓ ఏ ల రాష్ట్ర మహాసభలు.

### రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా సి హెచ్ రూపదేవి, కే ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నిక.

### మరో 13 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్లుగాను, 43 మంది కమిటీ సభ్యులు గా ఎన్నిక.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:**
ఏపీ వి ఓ ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర 5 వ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ నెల 27 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు రెండవరోజుల పాటునంద్యాల జిల్లా కేంద్రం లోని జేకే ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రతినిధులు సభలో పలు తీర్మానలను చేయడంతోపాటు భవిష్యత్తు కర్తవ్యలను సమావేశం లో రూపొందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ధనలక్ష్మి మాట్లాడుతూ రాబోయే కాలంలో వి ఓ ఏ ల సమస్యల పైన కనీస వేతనం పెంపుకు, హెచ్ ఆర్ పాలసీ అమలు కోసం పోరాటాలకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. వి ఓ ఏ ల ఇతర సమస్యల పైన పీడీ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలకు, 2026 ఫిబ్రవరి, మర్చి నెలల్లో జరిగే అసెబ్లీ సమావేశాల సందర్బంగా తలపెట్టిన చలో విజయవాడ కు వి ఓ ఏ లను సిద్ధం చేయాలన్నారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వ తేదీ వరకు వైజాగ్ లో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలు జరుగనున్నాయని చివరి రోజు జరిగే ర్యాలీలో వి ఓ ఏ లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు వి ఓ ఏ ల అక్రమ తొలగింపులను, రాజకీయ వేధింపులు



ఆపాలని డిమాండ్ చేస్తూ మహాసభలో పలు తీర్మాణాలను చేశారు. అందులో కనీస వేతనం పెంచాలి. పెండింగ్ బకాయి వేతనాలు చెల్లించాలి. ఆన్లైన్ పని బారాన్ని తగ్గించాలి. హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, 5జి మొబైల్స్, సిమ్ కార్డ్స్ ఇవ్వాలని,2 సంవత్సరాల స్త్రీనిధి ఇన్సెంటివ్స్ ఇవ్వాలని, వి ఓ ఏ లకు 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలనీ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని తీర్మానం చేశారు.ఏపీ వెలుగు వి ఓ ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ 58మందితో ఎన్నికైంది. అందులో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సి హెచ్ రూపదేవి, కే ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా,మరో 13 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్లుగాను, 43 మంది కమిటీ సభ్యులు గా ఎన్నియ్యారు.ఉపాధ్యక్షులు గా నిర్మలమ్మ, క్రిష్ణమ్మ, ఉమాదేవి, రెడ్డప్పరెడ్డి, సోమన్న, రామకృష్ణ లు, సహాయ కార్యదర్శులు గా వెంకట లక్ష్మి, స్వరూప, సుభాషిణి, ప్రకాష్, మహేష్ తోపాటు బాపట్ల జిల్లానుండి ఒక్కరిని కో అప్షన్ సభ్యులు గా తీసుకున్నారు.

## అవుకు-తాడిపత్రి రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం.

### బస్సును ఢీకొన్న లారీ.. ఒకరి మృతి, పలువురికి గాయాలు.!

**ఆంధ్ర ప్రగతి అవుకు అక్టోబర్ 28:**
అవుకు నుండి తాడిపత్రి వెళ్లే ప్రధాన రహదారిపై ఈ రోజు ఉదయం ఉప్పలపాడు ఆర్చ్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా, పలువురు ప్రయాణికులు గాయపడ్డారు.వేగంగా వచ్చిన ఒక భారీ లారీ ఎదురుగా వస్తున్న ఆర్టీసీ ప్రైవేట్ బస్సును ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది.



**ప్రమాద నష్టం వివరాలు**
మృతులు: ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించినట్లు సమాచారం. మృతుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. గాయపడిన వారు బస్సులోని పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.వాహనాల నష్టం ప్రమాద తీవ్రత కారణంగా బస్సు ముందు భాగం (డ్రైవర్ క్యాబిన్ ప్రాంతం) మరియు లారీ భారీగా ధ్వంసమయ్యాయి.ట్రాఫిక్ అంతరాయం: ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే పనులు కొనసాగుతున్నాయి.డ్రైవర్ల నిర్లక్ష్యం లేదా అధిక వేగం కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుడి వివరాలు లేదా గాయపడిన వారి సంఖ్య వంటి మరింత సమాచారం అందుబాటులోకి వస్తే నివేదికను తెలియజేస్తామన్నారు.

## తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 28:**
నంద్యాల మండలంకానాల మరియు పాండురంగాపురం గ్రామాలలో వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటను జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల మద్దిలేటి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల శాస్త్రవేత్తలు నీలిమ, చైతన్య నంద్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు జయప్రకాష్ రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి నంద్యాల ప్రసాద్ రావు తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారు ప్రస్తుతము వరి పంటను కాపాడుకోవడానికి చేపట్టవలసిన కొన్ని పద్ధతులను రైతులకు సూచించడం జరిగినది. వర్షం తగ్గుముఖం పట్టిన తర్వాత పంటలో నీరు పోయే మార్గం ఏర్పాటు చేయాలని అలాగే పడిపోయిన వరి పనలను కట్టలుగా కట్టుకోవాలని అలాగే ధాన్యం మొలకేత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వర్షం కారణంగా వరి పంటలో గింజలు నల్లబడడం అదేవిధంగా పలు తెగుళ్లు ఆశించే అవకాశం ఉందని, కావున వర్షం తగ్గిన తర్వాత ముఖ్యంగా మానిపండు తెగులు ఆశించే అవకాశం ఉన్నదని దీని నివారణకు ప్రొపికోనజోల్ 1 మి . లి లీటరు నీటికి , అలాగే బ్యాక్టీరియా ఎండు తెగులు నివారణకు ప్లాంటామైసిన్ 1 మి.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు, నంద్యాల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల డివిజన్లోని అన్ని మండలాలలో రైతు సేవా సిబ్బందిని అప్రమత్తం చేశామని గ్రామస్థాయిలో రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి నంద్యాల ప్రసాద్ రావు మాట్లాడుతూ మండలంలో దెబ్బతిన్న పంటల వివరాలను ఎప్పటికప్పుడు ప్రాథమిక నివేదికను జిల్లా అధికారులకు తెలియజేస్తున్నామని అలాగే మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల సిబ్బందిని వారి గ్రామాలలోని పంట పొలాలను సందర్శించి రైతులకు ప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించాలని ఆదేశించడం జరిగిందని తెలియజేశారు.

## వాణిజ్య పనుల శాఖ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలి.

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప, కోశాధికారి శ్రీనివాసులు డిమాండ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28:** చిత్తూరు జిల్లా వాణిజ్య పన్నుల శాఖ సబ్ డివిజనల్ జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ్‌రెడ్డి తన వద్ద పనిచేసే చిరు ఉద్యోగులను కులం పేరుతో అవమానించి, భౌతిక దాడికి పాల్పడిన సంఘటనపై ఆ అధికారి పై వెంటనే సస్పెన్షన్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా యూనిట్ డిమాండ్ చేసింది. నంద్యాల జిల్లా అధ్యక్షుడు కె. నాగేంద్రప్ప, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆ అధికారి ఆఫీసు సబ్‌ఆర్డినేట్ ఏ. లవ్‌కుమార్, కే. భరత్‌లను కుల వివక్షతో దూషించడం, మానసికంగా వేధించడం, చెప్పులు బయట వదిలి లోపలికి రావాలని ఆదేశించడం ప్రజాస్వామ్యంలో అసహ్యకరమని విమర్శించారు. వెంటనే అధికారిపై షెడ్యూల్ కులాల అధికార రక్షణ చట్టం ప్రకారం తీవ్రమైన నేరాలుగా పరిగణించవచ్చని పేర్కొన్నారు. దీనిపై వెంటనే విచారణ జరిపి, రవీంద్రనాథ్‌రెడ్డిని తక్షణ సస్పెన్షన్ చేయాలని వారు అధికారులను కోరారు. ప్రభుత్వ పథకాలు అమలుచేస్తున్న ఉద్యోగులు కూడా ఇటువంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో, సామాన్య ప్రజల పరిస్థితి ఎంత విషమంగా ఉంటుందో గ్రహించవలసిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా రాష్ట్ర నాయకత్వం ఆదేశాలనుసారం తదుపరి కార్యాచరణ ప్రకటించడం జరుగుతుంది అని తెలిపారు.

# మోసపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం.!

## ముఖ్యమంత్రి ని కలిసినఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ అక్టోబర్ 28:**



వర్షానికి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని మరియు దొర్నిపాడు మండలంలో ఉద్యోగాల పేరిట డబ్బులు కట్టి మోసపోయిన ప్రజలకు న్యాయం చేయాలంటూ ఈ రెండు విషయాల పైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కలిసి వివరించారు. వర్ష ప్రభావం వల్ల రైతులు కోసి ఆరబెట్టిన ధాన్యం సుమారు 1,35,000 క్వింటాలు నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి తుఫాను తగ్గిన వెంటనే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కోత దశలో ఉన్న పంట కూడా సుమారు 88 వేల క్వింటాలు పంట నష్టం వాటిల్లిందని వారిని కూడా ఆదుకోవాలని తెలిపిన- ఎమ్మెల్యే- భూమా అఖిలప్రియ నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు దొర్నిపాడు మండలంలో హెల్త్ అండ్ వెల్త్ ద్వారా ప్రజల నుండి డబ్బులు కట్టించుకోని ప్రజలకు మోసం చేశారని విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పందించిన ముఖ్యమంత్రి తుఫాన్ తగ్గిన వెంటనే డిజిపి కి ఆదేశాలు జారీ చేసి మోసపోయిన ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## - విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతిమహానంది అక్టోబర్ 28:** మహానంది క్షేత్రం పరిసరాల్లో కొత్తగా ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక దుకాణాల వద్ద రెండు రోజులు గా కురుస్తున్న తుఫాను వల్ల విద్యుత్ పరికరాలతో జాగ్రత్త వహించాలని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి దుకాణదారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల ఇనుప షెడ్లు, విద్యుత్ స్తంభాల వద్ద జాగ్రత్త వహించాలని, ఏదైనా అంతరాయం కానీ, సమస్య కానీ ఉంటే తమ సిబ్బంది దృష్టికి తీసుకొని రావాలని తగు జాగ్రత్తలు, సూచనలు ఇచ్చారు.

# గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలి

## -సర్పంచ్ అస్లాం భాష.



**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 28:**
మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ అస్లాం భాష పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి పంచాయతీ పరిధిలోని ఎం సి ఫారం గ్రామ ప్రజలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పాలేరు వాగు వరద ముంపుకు గురయ్యే గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని, ముఖ్యంగా రాత్రి సమయంలో వరద వచ్చే సూచనలు ఉన్నట్లు తెలుస్తుంది అని కావున గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సహాయ సహకారాలకు చరవాణి ద్వారా నన్ను సంప్రదించగలరు అని పేర్కొన్నారు.

# వరి సాగులో జాగ్రత్తలు పాటించాలి.

**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 28:**మొంథా తుఫాన్ కారణంగా కురిసే భారీ వర్షాలకు వరి సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం నందిపల్లి గ్రామంలో పర్యటించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. భారీగా వర్షాలు కురిసినప్పుడు వరి పంటపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పొట్ట దశలో వరి పైరు నీటి ముంపుకు గురి అయితే నీటిని వీలైనంత త్వరగా బయటికి పంపాలన్నారు. వాలిపోయిన చేనును నాలుగైదు దబ్బులు చొప్పున కలిపి కట్టి పైకి లేపాలని, కట్టిన చేనుకు పాము పొడ తెగులు ఆశించే అవకాశం ఎక్కువ కావున నివారణకు ప్రోపికొనజోల్ 1 మి.లీ లేదా వాలిడామైసిన్ 2 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి దుబ్బుకు తగిలేలా పిచికారి చేయాలన్నారు. పంట కోతకు వచ్చిన దశలో వర్షాల వలన గింజలు మొలక రాకుండా వరి వెన్నుల మీద ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి, వి ఏ ఏ చంద్రశేఖర్,రైతులు పాల్గొన్నారు.



### మొందా తుఫాన్ నేపథ్యంలో..ఆళ్లగడ్డలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

### టిడిపి యువ నాయకులు భూమ విఖ్యాత్ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28:**



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ప్రాంతంలో ప్రభుత్వం ఇచ్చిన వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆళ్లగడ్డ తాలూకాలో వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల భద్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.ఈ నేపథ్యంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయంలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. ప్రజలు వర్షాల కారణంగా ఎదుర్కొనే ఏవైనా అత్యవసర సమస్యలను, గృహ నష్టం, విద్యుత్ అంతరాయం, రహదారి సమస్యలు, చెట్ల కొమ్మలు విరిగిపడడం వంటి విషయాలను వెంటనే ఈ కంట్రోల్ రూమ్‌కు తెలియజేయవచ్చని తెలిపారు.ఏ సమయంలోనైనా ప్రజలు 9993339350 నంబర్‌కు కాల్ చేసి తమ సమస్యలు తెలియజేయవచ్చని, ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులకు తక్షణమే పంపించి చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు.ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతే తమ ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. వర్షాల సమయంలో అప్రయోజకంగా బయటకు వెళ్లకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని, పిల్లలు మరియు వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు

# మెంథా తుపాను ఎఫెక్ట్..

## పంటల రక్షణకు జాగ్రత్తలు అవసరం.

- **-పొలాల్లో నీరు నిల్వ ఉండకూడదు.**
- **- నీరు తగ్గిన తర్వాత యూరియా లేదా పొటాషియం నైట్రేట్ పిచికారీ చేయాలి.**
- **- ఫంగస్ వ్యాధులు రాకుండా కార్బెండజిం లేదా మెటాలాక్సిల్ వాడాలి.**
- **- పూత దశలో ప్రోపికొనాజోల్ / హెక్సాకొనజోల్ పిచికారీ చేయాలి.**
- **- దుబ్బు దశలో యూరియా, ఎంఓపి వేయాలి.**
- **- వర్షాలు తగ్గే వరకు మొక్కజొన్న కోత వాయిదా వేసుకోవాలి.**
- **-శిరివెళ్ళ మండల వ్యవసాయ అధికారి సుధాకర్ సూచనలు.**




**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ అక్టోబర్ 28:**
మెంథా తుపాను ప్రభావంతో శిరివెళ్ళ మండలంలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పంటలలో జాగ్రత్తలు తీసుకోవాలని శిరివెళ్ళ మండల వ్యవసాయ అధికారి సుధాకర్ సూచించారు.
అధిక వర్షాల కారణంగా పంటలు నీటమునిగే ప్రమాదం ఉండటంతో రైతులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఏఓ సుధాకర్ మాట్లాడుతూ... మొక్కజొన్న పంటలో రెండు రోజులకు మించి నీరు నిల్వ ఉండకూడదని , పొలాల్లో మురుగు కాల్వలు ఏర్పాటు చేసి నీటిని బయటకు పంపాలని తెలిపారు.
నీరు తగ్గిన తర్వాత పంటకు 2 శాతం యూరియా లేదా 1 శాతం పొటాషియం నైట్రేట్ పిచికారీ చేయడం వల్ల పంట శక్తి నిలబడుతుందని వివరించారు.
అధిక తేమ వలన కాండం కుళ్ళు , వేరు కుళ్ళు , గింజ బూజు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.దీన్ని నివారించడానికి కార్బెండజిం 2%–%3 గ్రా / లీటరు నీటికి లేదా మెటాలాక్సిల్ 2 గ్రా / లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.
వరి పంట పూత దశలో ఉన్నందున పొలాల్లో నీరు నిల్వ లేకుండా మురుగు కాల్వలు ఏర్పాటుచేయాలని రైతులను కోరారు. వర్షాలు తగ్గిన తర్వాత ప్రోపికొనాజోల్ 25 ఈసీ 200 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 5 ఎస్సీ 400 మి.లీ పిచికారీ చేయడం ద్వారా గింజ రంగు మారకుండా , పొడి తెగులు , మానిపండు తెగులు వంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చని తెలిపారు.
వరి దుబ్బు దశలో ఉన్న పంటలకు ఎకరానికి 20 కిలోల యూరియా , 20 కిలోల ఎంఓపి వేయడం ద్వారా పంట ఎదుగుదల మెరుగుపడుతుందని సలహా ఇచ్చారు. మొక్కజొన్న పంటను వెంటనే కోయకూడదని , వర్షాలు తగ్గిన తర్వాత కోత పనులు చేపట్టాలని సూచించారు.
లేదంటే గింజ బూజు లేదా కుళ్ళు వచ్చే అవకాశం ఉందన్నారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించేందుకు అధికారులు పంటల పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తే పంట నష్టం తక్కువగా ఉంటుందని తెలిపారు.

# భారీ వర్షాల కు నంద్యాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.!

## అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీచేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

### లోతట్టు ప్రాంతాలను స్వయంగా వెళ్లి పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28:**
మెంథా తుఫాను ముంచుకొస్తున్న నేపథ్యంలో, నంద్యాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజల భద్రత, రక్షణ విషయంలో ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ నంద్యాల లోతట్టు ప్రాంతాలు హరిజనవాడ , కుందునది (రాణి మహారాణి దగ్గర) , సలీంనగర్ చామకాలువ , శ్యాం నగర్ , ఎస్బిఐ కాలనీ (రామకృష్ణ పిజి కాలేజ్ దగ్గర) , విశ్వనగర్ ప్రాంతాలను అధికారులతో కలిసి స్వయంగా వెళ్లి పరిశీలించారు నంద్యాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

**అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు:**
ఈ విపత్కర సమయంలో ప్రజలను సురక్షితంగా ఉంచడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం, విపత్తు నిర్వహణ బృందాలు అత్యంత సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని కోరారు. "ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడటమే మన తక్షణ కర్తవ్యం అని, అధికారులు 24 గంటలూ అందుబాటులో ఉండి, ఎటువంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలిని . ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న గ్రామాలలో ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్ఠంగా అమలు చేయాలిని . అవసరమైన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని" మంత్రి ఫరూక్ ఆదేశించారు.

**నంద్యాల ప్రజలకు అత్యవసర సూచనలు**
తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రజలు వ్యక్తిగత భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి ఫరూక్ విజ్ఞప్తి చేశారు. 1) తుఫాను కదలిక, తీవ్రత గురించి అధికారిక వర్గాల నుండి వెలువడే తాజా సమాచారాన్ని, హెచ్చరికలను నిరంతరం తెలుసుకుంటూ ఉండాలని. వదంతులను నమ్మవద్దన్నారు. 2) తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు అనవసర ప్రయాణాలను పూర్తిగా మానుకోవాలని . సురక్షితంగా ఇంట్లోనే ఉండాలని సూచించారు. 3) సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లడానికి అవసరమైతే సిద్ధంగా ఉండాలని,తుఫాను సమయంలో బయట ఉండకుండా, ప్రభుత్వ ఆశ్రయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 4)తాగునీరు, ఆహారం, నిత్యావసర వస్తువులు, ముఖ్యమైన మందులు, టార్చ్ లైట్లు వంటి అత్యవసర వస్తువులను సిద్ధం చేసుకోవాలని కోరారు.
5) ప్రభుత్వ మరియు అధికార యంత్రాంగం ఇచ్చే సూచనలను, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని. విపత్తు నిర్వహణ బృందాలకు పూర్తి సహకారం అందించాలన్నారు.
6) పశువులను, ఇతర పెంపుడు జంతువులను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.
ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాలా సిద్ధంగా ఉందని, నంద్యాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సహకరిస్తే, మెంథా తుఫాను నుండి కలిగే నష్టాన్ని సమర్థవంతంగా తగ్గించవచ్చని మంత్రి ఫరూక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఏమైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణమే అధికారులను లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ కమిషనర్ శేషన్న , వన్ టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి , చాబోలు ఇలియాస్, భాస్కర్, బాలు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# భక్తిమార్గంతోనే జీవితానికి ధన్యత.

### కీర్తిరాజదాస్ స్వామి,-ఇస్కాన్ ధర్మప్రచారకులు

### ఆలూరులో ప్రారంభమైన తి.తి.దే. ధార్మిక కార్యక్రమాలు.



**ఆంధ్ర ప్రగతి ఆలూరు అక్టోబర్ 28:**
భక్తిమార్గంతోనే జీవితానికి ధన్యత చేకూరుతుందని, ప్రతివ్యక్తి భక్తిమార్గంలో నడవాలని ఇస్కాన్ ధర్మప్రచారకులు కీర్తిరాజదాస్ స్వామి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన ఆలూరులోని శ్రీ సాయిబాబా మందిరం నందు ధార్మిక కార్యక్రమాలు మొదటి రోజు వారు భాగవతంలోని కార్తిక దామోదరలీలపై ప్రవచించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మంగళవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజు సాయంత్రం ప్రవచనాలు మరియు భజనలు శుక్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జి. శ్రీనివాసులు రెడ్డి, వై. వీరభద్ర గౌడ్, పి.రామాంజనేయరెడ్డి, ఒ.వీరభద్ర గౌడ్, విశ్వహిందూ పరిషత్తు మఠమందిర ప్రముఖ్ భరత్ కుబేర, కమిటీ సభ్యులు బి.ఎర్రిస్వామి, జె. మల్లికార్జున, ఎస్.బి. శ్రీనివాసులు, బి. సూర్యనారాయణ, బి. రఘునాథ్ రెడ్డి, కె.లోకన్న గౌడ్, జె.సిద్ధ లింగయ్య స్వామి, బి. మల్లిఖార్జున, ఎం నాగేంద్రయ్య అర్చకులు జె.ఎర్రి స్వామి, నాగభూషణం స్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఎల్ఐసి ఉనికికే ప్రమాదం !

,అక్టోబర్28ఆంధ్ర ప్రగతి

ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు.గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం






మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్స్ అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్స్ విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పుల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదించాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి. నిజానిజాలను వెల్లడించేందుకు పోరాటం చేయాలి. ఓట్ చోరీ పక్కన పెట్టి ఎల్ఐసిని రక్షించే పోరాటానికి దిగాలి. అందుకు దేశంలోని ప్రజలు కూడా అడుగులు వేయాలి.

# నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు

## పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయం

## వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు



అమరావత్,,అక్టోబర్28ఆంధ్ర ప్రగతి : రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధవారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు పక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశిరచిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను పక్కా ముందస్తు ప్రణాళికతో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతంగా అధిగమించగలిగామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారులను, కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. తుపాను కారణంగా రైతులు నష్టపోతే.. పూర్తిగా ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

# తిరుమలలో మంచు దుప్పటి

## ముసురు కమ్ముకోవడంతో భక్తులకు ఇక్కట్లు



తిరుమల్,,అక్టోబర్28ఆంధ్ర ప్రగతి మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం తిరుమలలో వేకువజాము నుంచే ముసురు వాతావరణం కనిపించింది. చిరుజల్లులే కావడంతో భక్తులకు పెద్దగా అసౌకర్యం కలుగలేదు. దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేస్తోంది. సాయంత్రానికి చలి తీవ్రత పెరిగింది. తుఫాన్ ప్రకటనల నేపథ్యంలో రద్దీ కూడా తక్కువగానే ఉంది. ఆలయ పరిసరాల్లో భక్తులు పలుచగా కనిపించారు.పదిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల ఘాట్‌రోడ్లపై ఫారెస్ట్, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. తరుచూ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. అనుకోకుండా కొండరాళ్లు, చెట్లు విరిగిపడితే వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘాట్‌రోడ్లలో నెమ్మదిగా ప్రయాణించాలని, చెట్ల కింద ఉండకూడదంటూ ప్రకటనలు చేశారు.

# హైవేలపై టోల్ వసూళ్ల జోరు...

# 9 నెలల్లోనే రూ.49 వేల కోట్ల ఆదాయం

**ఈ ఏడాది 9 నెలల్లో 16 శాతం పెరిగిన టోల్ ఆదాయం**

**రూ.49,193 కోట్లకు చేరిన జాతీయ రహదారుల వసూళ్లువాహనాల రాకపోకలు పెరగడం, టోల్ రేట్ల పెంపే కారణం**

**మొత్తం ఆదాయంలో సగానికి పైగా పశ్చిమ, దక్షిణ భారతానిదే వాటా**

**ఉత్తర, దక్షిణాదిలో ప్రయాణికుల వాహనాలదే ఆధిపత్యం**

**తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో సరుకు రవాణా వాహనాలదే పైచేయి**




,అక్టోబర్28ఆంధ్ర ప్రగతి

దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై టోల్ వసూళ్లు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. 2025 క్యాలెండర్ ఇయర్‌లో మొదటి తొమ్మిది నెలల్లో (జనవరి-సెప్టెంబర్) టోల్ ఆదాయం ఏకంగా 16 శాతం వృద్ధితో రూ.49,193 కోట్లకు చేరింది. వాహనాల రాకపోకలు గణనీయంగా పెరగడం, నిర్ణీత కాల వ్యవధిలో టోల్ రుసుములను సవరించడమే ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణాలని 'ఐసీఆర్ఏ అనలిటిక్స్' మంగళవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.నివేదిక ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో టోల్ చెల్లించే వాహనాల సంఖ్య కూడా 12 శాతం పెరిగి 26,864 లక్షలకు చేరుకుంది. గతేడాది మొత్తం మీద ఎలక్ట్రానిక్ టోల్ వసూళ్లు రూ.57,940 కోట్లుగా నమోదయ్యాయి. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 11 శాతం అధికం. వాహనాల సంఖ్య పరంగా చూస్తే, 2023లో 30,383 లక్షలుగా ఉన్న టోల్ లావాదేవీలు, 2024 నాటికి 32,515 లక్షలకు పెరిగాయి.వాహనాల సంఖ్య కంటే టోల్ ఆదాయం వేగంగా పెరగడానికి భారీ వాహనాల వాటా ఎక్కువగా ఉండటం, టోల్ ఛార్జీల పెంపు వంటి అంశాలు దోహదపడినట్లు ఐసీఆర్ఏ విశ్లేషించింది.

**పశ్చిమ, దక్షిణ భారతానిదే సింహభాగం**

దేశ మొత్తం టోల్ ఆదాయంలో పశ్చిమ, దక్షిణ భారతదేశంలోని కారిడార్ల వాటా సగానికి పైగా ఉండటం స్థిరంగా కొనసాగుతోంది. ఈ ఏడాది 9 నెలల కాలంలో మొత్తం వసూళ్లలో పశ్చిమ భారతదేశం సుమారు 30 శాతంతో అగ్రస్థానంలో ఉండగా, దక్షిణాది 25 శాతంతో రెండో స్థానంలో, ఉత్తర భారతదేశం 23 శాతంతో మూడో స్థానంలో నిలిచాయి. తూర్పు, మధ్య భారతదేశం కలిపి నాలుగో వంతు వాటాను కలిగి ఉన్నాయి.

**ప్రాంతాలను బట్టి మారుతున్న వాహనాల తీరు**

పశ్చిమ, మధ్య, తూర్పు భారతదేశంలో టోల్ చెల్లించే వాహనాల్లో 50 శాతానికి పైగా వాణిజ్య వాహనాలే (సరుకు రవాణా) ఉంటున్నాయి. ముఖ్యంగా ఒడిశా, ఏపీలోని గనులు-ఓడరేవుల కారిడార్లు, ఛత్తీస్‌గఢ్‌లోని ఖనిజ ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల గుండా పారిశ్రామిక, లాజిస్టిక్స్ కార్యకలాపాలు చురుగ్గా సాగడమే ఇందుకు కారణమని ఐసీఆర్ఏ అనలిటిక్స్ నాలెడ్జ్ సర్వీసెస్ హెడ్ మధుబని సేన్‌గుప్తా వివరించారు.


దీనికి భిన్నంగా, ఉత్తర, దక్షిణ భారతదేశంలో ప్రయాణికుల వాహనాలదే ఆధిపత్యం. ఇక్కడి టోల్ లావాదేవీలలో 65 నుంచి 70 శాతం కార్లు, జీపులే ఉంటున్నాయి. జనసాంద్రత ఎక్కువగా ఉన్న నగరాలు, శివారు ప్రాంతాలు, వ్యక్తిగత వాహనాల వినియోగం అధికంగా ఉండటం వల్ల ఈ ధోరణి కనిపిస్తోంది. మధ్య భారతదేశంలోని %చీఎ-44, చీఎ-47, చీఎ%-52 వంటి కారిడార్లు సరుకు రవాణాతో పాటు అంతర్రాష్ట్ర ప్రయాణికుల రద్దీతో మిశ్రమ వినియోగ నెట్‌వర్క్‌గా మారుతున్నాయని నివేదిక పేర్కొంది.

## ఆపద్బాంధవుడిగా ఆదుకున్న

# ఎమ్మెల్యే బుడ్డా రాజన్న.

**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు అక్టోబర్ 28:**

సున్నిపెంట గ్రామానికి చెందిన ఎర్ర రమణమ్మ గత కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ గుంటూరులోని ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్ అనివార్యం కావడంతో ఇప్పటికే ఆర్థిక పరిస్థితి అనుకూలించక ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అండగా నిలిచారు. సోమవారం నాడు సున్నిపెంట గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు విచ్చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కి ఎర్ర రమణమ్మ కుటుంబ సభ్యులు తమ ఆవేదనను వివరించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తక్షణం స్పందించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఎల్ఓసి కోసం లేటర్ ఇచ్చి, వెంటనే అధికారులతో మాట్లాడి గంటల వ్యవధిలోనే ఆపరేషన్ కు అవసరమైన రూ.2.50 లక్షల ను ప్రభుత్వం తరఫున మంజూరు చేయించారు. ఈ మేరకు ఎర్ర రమణమ్మ కుమారుడికి విజయవాడలో అధికారులు ఎల్ ఓ సి లేటర్ ను అందజేశారు. తమ ఆవేదనను అర్థం చేసుకొని గంటల వ్యవధిలోనే గుండె ఆపరేషన్ కోసం %బాూజ% మంజూరు చేసిన సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, మంజూరు చేయించి ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కి ఎర్ర రమణమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# దుమ్మురేపిన స్మృతి మంధాన!



ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన దుమ్మురేపింది. కెరీర్ బెస్ట్ రేటింగ్ పాయింట్స్‌తో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ప్రస్తుతం భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్ 2025లో స్మృతి మంధాన అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో జరిగిన గత లీగ్ మ్యాచ్‌లో మంధాన సెంచరీతో చెలరేగిన విషయం విదితమే. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 6 ఇన్నింగ్స్‌లు ఆడిన మంధాన 365 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతోంది. ఇదే టోర్నీలో ఆస్ట్రేలియాపై 80, ఇంగ్లండ్‌పై 88 పరుగులు చేసింది. దాంతో స్మృతి మంధాన ఖాతాలో 828 రేటింగ్ పాయింట్స్ చేరాయి. స్మృతి మంధాన కెరీర్‌లో ఇదే అత్యుత్తమ రేటింగ్ పాయింట్స్. మంధాన తర్వాత ఆష్లీన్ గార్డ్‌నర్(731) రేటింగ్ పాయింట్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఆమె ఆరు స్థానాలు ఎగబాకింది. మంధానకు ఆమెకు 97 పాయింట్ల వ్యత్యాసం ఉంది. లారా వోల్వార్ట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకొని రెండో స్థానంలో నిలిచింది. భారత్ నుంచి మరే బ్యాటర్ టాప్-10లో లేకపోవడం గమనార్హం. హర్మన్ ప్రీత్ కౌర్ మూడు స్థానాలు దిగజారి 18వ స్థానంలో నిలవగా.. జెమీమా రోడ్రిగ్స్ 8 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌పై సెంచరీతో చెలరేగిన ప్రతికా రావల్ 12 స్థానాలు ఎగబాకి 27వ ర్యాంక్ అందుకుంది. బౌలింగ్ విభాగంలో ఆస్ట్రేలియా బౌలర్ అలాన కింగ్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. ఆ దేశానికే చెందిన ఆష్లీ గార్డ్‌నర్ రెండో స్థానంలో నిలిచింది. సౌతాఫ్రికా బౌలర్ మరిజన్నే కాప్ నాలుగు, దీప్తి శర్మ ఐదో స్థానంతో సరిపెట్టుకుంది.గురువారం జరగనున్న సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ ప్రతీకా రావల్ గాయంతో జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. సమష్టిగా రాణిస్తేనే ఆస్ట్రేలియాపై టీమిండియాకు విజయం దక్కనుంది.

# టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్లు



టీ20 ఇంటర్నేషనల్ ఫార్మాట్ వచ్చాక క్రికెట్‌లో వేగం పెరిగింది. ఒకప్పుడు వన్డేలో సెంచరీ అంటే ప్రత్యేకంగా ఉండేది. కానీ పొట్టి పార్మాట్లో 20 ఓవర్ల ఆటలో సెంచరీ సాధించడం చాలా మంది దిగ్గజాలకు ఇప్పటికీ ఒక సవాలుగా మారింది. కేవలం 120 బంతుల ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు చేయడానికి బ్యాటర్లకు క్లీన్ హిట్టింగ్, నిలకడ, టెక్నిక్ అవసరం. ఇటీవల కాలంలో టీ20 క్రికెట్‌లో అనేక విధ్వంసకర బ్యాటర్లు తెరపైకి వచ్చారు. వారు పరుగులు సాధించడమే కాకుండా, మెరుపు సెంచరీలు సాధించి బౌలర్లకు ముప్పు తెచ్చారు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్, రోహిత్ శర్మ సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రిటకెట్లో 5 సెంచరీలతో గ్లెన్ మాక్స్‌వెల్‌తో కలిసి అగ్రస్థానంలో ఉన్నాడు. 2007లో టీ20 ఇంటర్నేషనల్‌లో అరంగేట్రం చేసిన రోహిత్ ఇప్పటివరకు 159 మ్యాచ్‌లలో 4,231 పరుగులు చేశాడు. హిట్ మ్యాన్ అత్యధిక స్కోరు 121 పరుగులు. 140 స్ట్రైక్ రేట్, 32 కంటే ఎక్కువ సగటుతో రోహిత్ చాలాసార్లు టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ ఇంటర్నేషనల్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్లలో ఒకడు. 2012 నుండి 2025 వరకు ఆడిన 124 %%20 మ్యాచ్‌లలో మాక్సీ 5 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతడి అత్యుత్తమ స్కోరు 145 పరుగులు కాగా, ఫార్మాట్లో మొత్తం 2833 పరుగులు చేశాడు. 156 స్ట్రైక్ రేట్‌తో పరుగులు సాధిస్తూ మాక్స్‌వెల్ ఫార్మాట్‌లో ప్రత్యర్థి జట్ల బౌలర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ ఫిల్ సాల్ట్ ఇటీవల అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. ఫిల్ సాల్ట్ కేవలం 50 మ్యాచ్‌లలోనే 4 సెంచరీలు సాధించాడంటే అతడు ఏ స్థాయిలో చెలరేగుతాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సాల్ట్ స్ట్రైక్ రేట్ 168 కంటే ఎక్కువ. ఇది ఈ ఫార్మాట్‌లో కనీసం 50 మ్యాచ్‌లాడిన ఏ బ్యాట్స్‌మెన్‌కైనా అత్యధికం. ఫిల్ సాల్ట్‌ను ఇంగ్లాండ్ జట్టుకు టీ20 స్పెషలిస్ట్ అని భావిస్తారు. టీమిండియా 'మిస్టర్ 360 డిగ్రీ' ఆటగాడిగా పిలుచుకునే సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ సూర్య ఇప్పటివరకు 90 మ్యాచ్‌లలో 2670 పరుగులు చేయగా, ఇందులో 4 సెంచరీలు ఉన్నాయి. 164 స్ట్రైక్ రేట్, 37 సగటుతో సూర్య క్రికెట్‌లోని అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. సమోవాకు చెందిన డేరియస్ విస్సర్ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. విస్సర్ కేవలం 17 మ్యాచ్‌లలో 3 సెంచరీలు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. పొట్టి ఫార్మాట్‌లో విస్సర్ ఇప్పటివరకు 578 పరుగులు చేశాడు. అతని సగటు 41 కంటే ఎక్కువ, కాగా స్ట్రైక్ రేట్ 150 పైగా ఉంది.

# సూర్య పేలవ ఫామ్‌పై ఆందోళన అవసరం లేదు

## • సూర్యకుమార్ యాదవ్‌కు అండగా గౌతమ్ గంభీర్




టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అండగా నిలిచాడు. సూర్య పేలవ ఫామ్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నాడు. దూకుడుగా ఆడాలనేది జట్టు నిర్ణయమని, ఆ ప్రయత్నంలోనే సూర్య విఫలమవుతున్నాడని వివరణ ఇచ్చాడు. ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. గత 7 మ్యాచ్‌ల్లో సూర్య 72 పరుగులు మాత్రమే చేయగలిగాడు. దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచినా.. బ్యాటర్‌గా సూర్య నిరాశపర్చాడు. ఈ క్రమంలోనే అతనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సూర్యకుమార్ యాదవ్ మునపటిలా ఆడలేకపోతున్నాడని, జట్టుకు భారంగా మారాడనే కామెంట్లు వినిపిస్తున్నాయి. కెప్టెన్సీ లేకుంటే సూర్యకు తుది జట్టులో చోటు దక్కేది కాదనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో సూర్య ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. ఈ సిరీస్‌లో తప్పకుండా సూర్య రాణిస్తాడని ధీమా వ్యక్తం చేశాడు.'నిజాయితీగా చెప్పాలంటే సూర్య బ్యాటింగ్ ఫామ్‌పై నాకు ఎలాంటి ఆందోళన లేదు. ఎందుకంటే దూకుడైన బ్యాటింగ్ అప్రోచ్‌ను కొనసాగించాలని మేం జట్టుగా నిర్ణయించుకున్నాం. ఈ అప్రోచ్‌ను అనుసరించినప్పుడు వైఫల్యాలు కూడా ఎదురవుతాయి. 30 బంతుల్లో 40 పరుగులు చేయడం సూర్యకు పెద్ద కష్టం. అలా చేసి విమర్శల నుంచి తప్పించుకోవచ్చు. కానీ మేం అలా చేయలనుకోవడం లేదు. వ్యక్తిగత ప్రదర్శనల కన్నా జట్టు విజయానికే ప్రాధాన్యత ఇస్తున్నాం.దూకుడుగా ఆడి వైఫల్యం ఎదురైనా అంగీకరించాలని కలిసికట్టుగా నిర్ణయించాం. ఆసియా కప్‌లో అభిషేక్ అద్భుతంగా ఆడాడు. అతను ఇదే జోరును ఆస్ట్రేలియాతో సిరీస్‌లోనూ కొనసాగించాలని ఆశిస్తున్నాం. సూర్య కూడా టచ్‌లోకి వస్తే అతను మరింత బాధ్యత తీసుకుంటాడు. సూర్య గొప్ప వ్యక్తి. మంచి మనుషులే మెరుగైన నాయకులవుతారు. ఈ జట్టు తనది. ఆటను గమనించి అతనికి సరైన సలహాలు ఇవ్వడమే కోచ్‌గా నా పని.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ తనకు మరో పెద్ద సవాల్ అని గంభీర్ ఇన్‌స్టాలో పేర్కొన్నాడు.

# 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో ప్రాక్టీస్..



భారత్ - ఆస్ట్రేలియా టీ20 సిరీస్ మొదలవబోతోంది. అక్టోబర్ 29 న ఇరు జట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. కానీ కాన్‌బెర్రాలో విపరీతమైన చలితో టీమిండియా ఆటగాళ్లు తెగ ఇబ్బంది పడుతున్నారు. 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో డబుల్ జాకెట్లు వేసుకున్నా వణికిపోతూనే ప్రాక్టీస్ చేస్తున్నారు. వన్డే సిరీస్ ఓటమి తర్వాత టీ20 సిరీస్‌ను ఎలాగైనా గెలవాలని టీమిండియా చూస్తోంది. ఈ సిరీస్ టీ20 వరల్డ్ కప్ 2026కి కీలకం కానుంది. భారత్ - ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ఇలా ముగిసిందో లేదో అలా టీ20 సిరీస్ ఆరంభానికి సిద్ధమైంది. టీ20 సిరీస్‌తో పాటు చలికాలం కూడా ఎంటర్ అవడంతో పాపం టీమిండియా ప్లేయర్లు తెగ అవస్థలు పడుతున్నారు. భారత్ - ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్, అక్టోబర్ 29న కాన్‌బెర్రా వేదికగా జరగనుంది. దాంతో టీమిండియా ప్లేయర్లు రెండ్రోజుల ముందు నుంచే ప్రాక్టీస్ సెషన్ ప్రారంభించారు. అయితే కాన్‌బెర్రాలో విపరీతమైన చలి వాతావరణం ఉండటంతో అలానే ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నారు. టీమిండియా టీ20 స్క్వాడ్ ప్రాక్టీస్ సెషన్ వీడియోను బీసీసీఐ విడుదల చేసింది. కాన్‌బెర్రా వేదికగా మొదటి టీ20 జరగనుండటంతో.. సోమవారం భారత జట్టు క్రీడాకారులు ప్రాక్టీస్ మొదలుపెట్టారు. అయితే, కాన్‌బెర్రాలో కేవలం 8 డిగ్రీల ఉష్ణోగ్రతే ఉండటంతో, పాపం ప్లేయర్లు చలికి అల్లాడిపోయారు. అంత చలిలో కూడా క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశారు. ప్రాక్టీస్ సెషన్‌లో ప్రతీ ప్లేయర్ డబుల్ జాకెట్ వేసుకున్నప్పటికీ చలికి తట్టుకోలేక పోయారు.భారత జట్టు ఆటగాళ్ల హావభావాలు, ఫన్నీ ఎక్స్‌ప్రెషన్‌ను క్యాపచ్యూర్ చేసిన బీసీసీఐ వాటన్నింటినీ ఓ వీడియోగా చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో పాటు జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ చలికి వణికిపోయారు. అయినా కూడా ప్రాక్టీస్ సెషన్ స్కిప్ చేయకుండా అలానే కొనసాగించారు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌ను 1 -2 తేడాతో ఓడిపోవడంతో.. టీ20 సిరీస్‌ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని భారత్ చూస్తోంది. యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టు ఇటీవల ఆసియా కప్ 2025లో ఓటమి ఎరుగకుండా వరుస విజయాలతో టైటిల్ సొంతం చేసుకుంది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత నుంచి టీ20ల్లో టీమిండియా దూసుకుపోతోంది. ఆల్‌రౌండర్లతో సత్తా చాటుతూ ప్రతీ సిరీస్‌లోనూ విజయం సాధిస్తూ వస్తోంది. మరి ఆస్ట్రేలియాపై కూడా విజయం సాధిస్తుందా? లేదా? అనేది వేచి చూడాలి.భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఐదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 మరి కొద్ది నెలల్లోనే ఉండటంతో ఈ సిరీస్ ఇరు జట్లకి చాలా కీలకంగా మారనుంది. దాంతో ఐసీసీ ఐదు టీ20ల సిరీస్‌కు మొగ్గు చూపింది. కాన్‌బెర్రా, మెల్‌బోర్న్, హోబర్ట్, గోల్డ్ కోస్ట్, బ్రిస్బేన్ వేదికగా ఈ ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. టీమిండియా నుంచి అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నారు.

# టీ20లో ఆసక్తికర ఘటన



బంగ్లాదేశ్ వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన తొలి టీ20లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బంగ్లాదేశ్ బ్యాటర్ టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాగా అంపైర్ ఔటిచ్చాడు. దాంతో అంతా అవాక్కయ్యారు. కానీ బ్యాటర్ హిట్ వికెట్ అయ్యాడని తెలిసి నోరెళ్లబెట్టారు. సోమవారం జరిగిన తొలి టీ20లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. షై హోప్ హిట్‌వికెట్‌తో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ముగియగా.. వెస్టిండీస్ 16 పరుగుల తేడాతో గెలుపొందింది. రొమారియో షెఫర్డ్ వేసిన ఆఖరి ఓవర్ నాలుగో బంతిని టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాడు. కానీ ఈ షాట్ ఆడే క్రమంలో స్టంప్స్‌ను తొక్కేసాడు. దాంతో అంపైర్ ఔటవ్వగా.. టస్కిన్ అహ్మద్ నవ్వుకుంటూ వెళ్లిపోయాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 165 పరుగులు చేసింది. అలిక్ అథనాజే(34), బ్రాండన్ కింగ్(33), షైహోప్(46 నాటౌట్), రోవ్‌మన్ పోవెల్(44 నాటౌట్) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో టస్కిన్ అహ్మద్(2/36) రెండు వికెట్లు తీయగా.. రిషద్ హొస్సేన్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌటైంది. తంజిమ్ హసన్ సకీబ్(27 బంతుల్లో 3 ఫోర్లతో 33), టౌహిడ్ హృదయ్(28) రాణించినా ఫలితం లేకపోయింది. బంగ్లాదేశ్ బౌలర్లలో జైడన్ సీల్స్, జాసన్ హోల్డర్ మూడేసి వికెట్లు తీయగా.. అకీల్ హొస్సేన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖారీ పిర్రే, రొమారియో షెఫర్డ్ తలో వికెట్ తీసారు.



# ఎలిమినేటర్-3లో పట్నాపై తెలుగు టైటాన్స్ గెలుపు


భరత్ హుడా (23)

న్యూఢిల్లీ: తెలుగు టైటాన్స్ స్టార్ ఆల్‌రౌండర్ భరత్ హుడా 23 పాయింట్లతో చెలరేగడంతో ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)లో ఆ జట్టు ట్రోఫీని ముద్దాడేందుకు రెండు విజయాల దూరంలో నిలిచింది. మంగళవారం జరిగిన ఎలిమినేటర్-3లో టైటాన్స్ 46-39తో బలమైన పట్నా పైరేట్స్‌ను ఓడించి క్వాలిఫయర్-2 పోరుకు అర్హత సాధించింది. టైటాన్స్ స్టార్ ఆటగాడు భరత్ విజృంభణతో పట్నా ఆత్మరక్షణలో పడిపోయింది. భరత్‌తో పాటు టైటాన్స్ కెప్టెన్ మాలిక్ (5 పాయింట్లు), డిఫెండర్లు అజిత్, శుభమ్ రాణించారు. ఇక, బుధవారం జరిగే క్వాలిఫయర్-2లో పుణెరి పల్టన్‌తో టైటాన్స్ తాడోపేడో తేల్చుకోనుంది. ఇందులో నెగ్గిన జట్టు శుక్రవారం జరిగే ఫైనల్లో దబాంగ్ ఢిల్లీతో ట్రోఫీ కోసం పోటీ పడనుంది.


# ఆగని బెదిరింపులు..

## ఈసారి రజనీ, ధనుష్ టార్గెట్‌గా ఈమెయిల్



తమిళనాడులో బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతోంది. రాష్ట్రంలో వరుసగా సినీ, రాజకీయ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని వస్తున్న బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. తాజాగా సూపర్‌స్టార్ రజనీకాంత్, ప్రముఖ నటుడు ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. వీరితో పాటు టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుతంగై ఇంటిని కూడా పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఈమెయిల్ పంపారు.వివరాల్లోకి వెళితే... చెన్నైలోని డీజీపీ కార్యాలయానికి ఒక ఈమెయిల్ అందింది. అందులో పోయెస్ గార్డెన్‌లోని రజనీకాంత్, ధనుష్ నివాసాలతో పాటు కీల్పాక్కంలో ఉన్న కాంగ్రెస్ నేత సెల్వపెరుతంగై ఇంటిని పేల్చివేస్తామని ఆగంతకులు హెచ్చరించారు. ఈమెయిల్ అందిన వెంటనే అప్రమత్తమైన ఉన్నతాధికారులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలను హుటాహుటిన రంగంలోకి దించారు. సంబంధిత ప్రదేశాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.ఇటీవల కాలంలో తమిళనాడులో ప్రముఖులకు బాంబు బెదిరింపులు రావడం ఇది మొదటిసారి కాదు. ఈ నెల 3న ముఖ్యమంత్రి స్టాలిన్, నటి త్రిష నివాసాలు, బీజేపీ కార్యాలయంతో పాటు డీజీపీ ఆఫీసుకు సైతం బాంబు బెదిరింపులు వచ్చాయి. అలాగే, అక్టోబర్ 13న కూడా సీఎం స్టాలిన్, రజనీకాంత్ ఇళ్లకు ఇలాంటి బెదిరింపు మెయిల్స్ రావడం గమనార్హం. ఈ వరుస ఘటనలతో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.తాజా ఘటన నేపథ్యంలో చెన్నై వ్యాప్తంగా భద్రతను పెంచారు. ఈమెయిల్ ఎవరు పంపారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. వరుస బెదిరింపుల వెనుక ఒకే ముఠా హస్తం ఉందా? లేక వేర్వేరు వ్యక్తులు ఈ చర్యలకు పాల్పడుతున్నారా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.


# నాకు డబ్బు ముఖ్యం కాదు: ప్రియమణి



సినీ పరిశ్రమలో ఎప్పటినుంచో చర్చలో ఉన్న 'వేతన అసమానత' అంశంపై నటి ప్రియమణి తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. కథానాయకులతో పోలిస్తే తనకు తక్కువ పారితోషికం లభించిన సందర్భాలు ఉన్నప్పటికీ, తాను డబ్బు కంటే పాత్రలకే ఎక్కువ విలువ ఇస్తానని ఆమె స్పష్టం చేశారు. దక్షిణాది, ఉత్తరాది భాషల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియమణి తాజా ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నిజం చెప్పాలంటే, నా కెరీర్‌లో చాలాసార్లు నా సహనటుల కంటే తక్కువ పారితోషికం తీసుకున్నాను. కానీ ఈ విషయం నన్ను ఎప్పుడూ బాధపెట్టలేదు. ఎందుకంటే నేను డబ్బు కోసం సినిమాలు చేయను. నాకు పాత్ర నచ్చితే, అది ఎంత చిన్నదైనా సంతోషంగా ఒప్పుకుంటాను. సాధారణంగా స్టార్‌డమ్‌ను బట్టి పారితోషికం నిర్ణయిస్తారు, దాన్ని నేను గౌరవిస్తాను. అయితే ఒక పాత్రకు నేను అర్హురాలినని నాకు అనిపించినప్పుడు మాత్రం కచ్చితంగా డిమాండ్ చేస్తాను. కానీ అనవసరంగా రెమ్యూనరేషన్ పెంచమని అడగను. నటన వల్లే ప్రేక్షకులు మనల్ని గుర్తుంచుకుంటారు కానీ, మన పారితోషికం వల్ల కాదు" అని ప్రియమణి వివరించారు.ఇదే ఇంటర్వ్యూలో, దక్షిణాది, ఉత్తరాది పరిశ్రమల్లో పని విధానంలో ఉన్న తేడాల గురించి కూడా ఆమె ఆసక్తికరంగా మాట్లాడారు. "సౌత్‌లో ఉదయం 8 గంటలకు షూటింగ్ అంటే, సరిగ్గా ఆ సమయానికే మొదలవుతుంది. కానీ నార్త్‌లో మాత్రం ఆ సమయానికి నటీనటులు ఇంటి నుంచి బయల్దేరుతారు. వర్క్ డిసిప్లిన్‌లో ఈ తేడా స్పష్టంగా కనిపిస్తుంది" అని ఆమె తెలిపారు.ప్రస్తుతం ప్రియమణి కెరీర్ పరంగా బిజీగా ఉన్నారు. ఇటీవలే 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ', 'ది గుడ్ వైఫ్' వంటి వెబ్ సిరీస్‌లతో ప్రేక్షకులను పలకరించిన ఆమె, త్వరలో తమిళ స్టార్ హీరో విజయ్ నటిస్తున్న భారీ చిత్రం 'జన నాయగన్'లో ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు.

# ఎడిసన్ ఆఫ్ ఇండియా : మాధవన్ మరో ప్రయోగం

రాకెట్రి : నంబి ఎఫెక్ట్‌కమర్షియల్ విజయం తర్వాత, ఆర్.మాధవన్ మరోసారి సైంటిస్ట్ పాత్రలో నటిస్తున్నాడు. రాకెట్ సైన్స్ పితామహుడిగా పేరున్న ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ (తమిళియన్) పాత్రలో అతడి నటనకు ప్రశంసలు కురిసాయి. 2022లో విడుదలైన ఈ చిత్రం ఉత్తమ ఫీచర్ ఫిలిం కేటగిరీలో జాతీయ అవార్డును సైతం అందుకుంది. ఈ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో రూపొందించిన మాధవన్ టైటిల్ పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించాడు.
ఇప్పుడు మాధవన్ మరో సైంటిస్ట్ పాత్రలో నటిస్తున్నారు. భారతీయ సైంటిస్ట్ -ఇంజనీర్ జిడి నాయుడుగా అతడు తనను తాను తెరపై ఆవిష్కరించుకుంటున్నారు. పారిశ్రామిక మార్గదర్శకుడు నాయుడు పాత్రలో మాధవన్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ తాజాగా ఆవిష్కరించారు. ఈ పోస్టర్ చూడగానే..



సైంటిస్ట్ నాయుడు ఒరిజినల్ గెటప్‌లోకి మ్యాడీ ఒదిగిపోయిన తీరు ఆశ్చర్యపరుస్తోంది. బట్టతల.. సోడాబుడ్డి కళ్లద్దంతో వృద్ధ ఇంజనీర్‌గా కనిపిస్తున్న మాధవన్ ని గుర్తు పట్టడం ఎవరికైనా చాలా కష్టం. వర్క్‌షాప్‌లో లోహానికి టంకం వేస్తూ అతడు నిజమైన ప్రయోగశీలిగా కనిపిస్తున్నాడు. జి.డి. నాయుడు ఎవరి పాఠాలు వినలేదు. అతడు సెల్ఫ్ టీచింగ్ ఇంజనీర్.. పారిశ్రామికవేత్తగా తనను తాను ఆవిష్కరించుకున్నాడు. ఎందరికో మార్గదర్శకుడుగా మారారు. ఆయనను %-%ఎడిసన్ ఆఫ్ ఇండియా%-% అని పిలుస్తూ ఈ ప్రపంచం అతడి గొప్పతనాన్ని కీర్తించింది.మ్యాడీ తాజా లుక్ చూడగానే అతడు మరో సైంటిస్ట్ పాత్రకు ప్రాణం పోస్తున్నాడని నెటిజనులు కీర్తిస్తున్నారు. ప్రతిష్ఠాత్మక బయోపిక్ కి గోవింద్ వసంత సంగీతం అందిస్తుండగా, అరవింద్ కమలనాథన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.వర్గీస్ మూలన్ పిక్చర్స్ అధినేతలు వర్గీస్ మూలన్, విజయ్ మూలన్ .. ట్రైకలర్ ఫిల్మ్స్ అధినేతలు ఆర్. మాధవన్ - సరితా మాధవన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ బ్యానర్లు గతంలో ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ బయోపిక్ అయిన రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్‌ను నిర్మించిన సంగతి తెలిసిందే.ఈ బయోపిక్ చిత్రానికి కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సత్యరాజ్, జయరామ్, ప్రియమణి, దుషార విజయన్, తంబి రామయ్య, వినయ్ రాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నటుడు యోగి బాబు కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రను పోషిస్తున్నారని కథనాలు వచ్చినా, దీనిని మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# 'మా ఇంటి బంగారం'...

## కొత్త సినిమా మొదలుపెట్టిన సమంత





గత కొద్ది నెలలుగా ఉన్న ఊహాగానాలకు తెరదించుతూ స్టార్ హీరోయిన్ సమంత తన కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. 'మా ఇంటి బంగారం' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. ఈ విషయాన్ని సమంత స్వయంగా తన సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్' పతాకంపై ఆమె ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటం విశేషం.ఈ ప్రారంభోత్సవానికి సంబంధించిన కొన్ని ఫొటోలను సమంత తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వేడుకలో ఆమె నారింజ రంగు సల్వార్ కమీజ్‌లో ఎంతో ఉత్సాహంగా కనిపించారు. ఆమెతో పాటు తన పెంపుడు శునకం 'హాష్' కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనికి సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ, "ఏం చూస్తున్నావ్? వాళ్లు షూటింగ్‌తో బిజీగా ఉన్నారు" అని సరదా క్యాప్షన్ జోడించారు.
"ప్రేమ, ఆశీర్వాదాల మధ్య 'మా ఇంటి బంగారం' ప్రయాణం ముహూర్తంతో ప్రారంభమైంది. మేం ఏం సృష్టిస్తున్నామో మీతో పంచుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఈ ప్రత్యేకమైన సినిమాను ప్రారంభిస్తున్న మాకు మీ ప్రేమ, మద్దతు కావాలి" అని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ నెలలోనే తన కొత్త సినిమా షూటింగ్ మొదలవుతుందని సమంత ఇటీవల అభిమానులకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇదిలా ఉండగా, ఇటీవల ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2025లో పాల్గొన్న సమంత తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లపై మాట్లాడారు. "నా విడాకులు, అనారోగ్యం.. ప్రతీది ప్రజల ముందు బహిర్గతమైంది. బలహీనంగా ఉన్నందుకు నిరంతరం విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కొన్నాను" అని ఆమె తన ఆవేదనను పంచుకున్నారు.అల్లు అర్జున్ నటించిన 'పుష్ప: ది రైజ్' చిత్రంలోని 'ఊ అంటావా' పాటలో నటించడంపైనా ఆమె స్పందించారు. "అటువంటి పాటలు నేను చేయగలనా లేదా అని పరీక్షించుకోవడానికే చేశాను. నన్ను నేను ఎప్పుడూ సెక్సీగా భావించలేదు. అది కేవలం ఒక సవాలుగా తీసుకుని చేసిన ప్రయత్నం మాత్రమే" అని సమంత వివరించారు

# 'జైలర్ 2'లో బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ విద్యాబాలన్.!



రజనీకాంత్ కెరియర్లో చెప్పుకోదగిన సినిమాల జాబితాలో తప్పకుండా కనిపించేది 'జైలర్'. సన్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమాకి నెల్సన్ దర్శకత్వం వహించాడు. 200 కోట్లకి పైగా బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా, 600 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టింది. కథాకథనాలతో పాటు, అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకి ప్రధానమైన బలంగా నిలిచింది. అలాంటి ఈ సినిమాకి సీక్వెల్ రూపొందుతోంది.'జైలర్ 2' సినిమాకి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. మొదటి భాగంలో ఉన్న ఆర్టిస్టులు ఈ సీక్వెల్ లో కొనసాగనున్నారు. అయితే బాలీవుడ్ నుంచి ఒక సీనియర్ స్టార్ ను .. సీనియర్ హీరోయిన్ ను తీసుకున్నట్టుగా సమాచారం. ఆ సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి అయితే, ఆ బాలీవుడ్ భామ విద్యాబాలన్. ఈ ఇద్దరివీ ఈ సినిమాలో కీలకమైన పాత్రలనీ .. చాలా పవర్ఫుల్ పాత్రలని తెలుస్తోంది. 'జైలర్'లో లోకల్ రౌడీగా వినాయకన్ చెలరేగిపోయాడు. అయితే ఈ సీక్వెల్లో విలన్ గా మిథున్ చక్రవర్తి కనిపించనున్నాడు. ఆయన కూతురు పాత్రలో విద్యాబాలన్ కనిపించనుందని అంటున్నారు. 'జైలర్ 2' 1000 కోట్లు రాబట్టడం ఖాయమనే నమ్మకంతో రజనీ అభిమానులు ఉన్నారు. వాళ్ల అంచనాలను ఈ సినిమా ఎంతవరకూ అందుకుంటుందో .. వాళ్ల ఆశలను ఎంతవరకూ నిజం చేస్తుందో చూడాలి మరి.



# డకాయిట్ కొత్త రిలీజ్ డేట్

శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డకాయిట్'. మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్. ఈ సినిమా విడుదల వాయిదా పడుతూ వస్తోంది. తొలుత ఈ సినిమాలో శృతి హాసన్‌ని హీరోయిన్‌గా అనుకున్నారు. కానీ, అనుకోకుండా ఆమె ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకుంది. ఆ తర్వాత మృణాల్ ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల చేద్దామని భావించారు. కానీ, అనుకోని కారణాల వల్లా ఆ తేదీకి సినిమా రిలీజ్ చేయడం కుదరకపోవడంతో కొత్త విడుదల తేదని ప్రకటించారు. వచ్చే ఏడాది ఉగాది కానుకగా ఈ సినిమాను విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. మార్చి 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది. ఇందుకు సంబంధించి కొత్త పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. 'ఈసారి మామూలుగా ఉండదు.. వెనక్కి తిరిగి చూసేది లేదు' అని క్యాప్షన్ పెట్టారు. అడవి శేష్ నటించిన క్షణం, గూఢచారి సహా పలు సినిమాలకు కెమెరామెన్‌గా పని చేసిన షానీల్ డియో ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ సినిమాను సుప్రియ యార్లగడ్డ తెలుగు, హిందీ భాషల్లో నిర్మిస్తున్నారు. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు